విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

శుక్రవారం 05, జులై - 2024 4 పేజీలు

జగన్ రెడ్డీ వైసీపీ ఉంటుందో లేదో చూసుకో..

సర్వేపల్లి శాసనసభ్యులు మాజీ మంత్రి సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరులో మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలపై సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. పిన్నెల్లి పరామర్శ కోసం నెల్లూరుకు వచ్చిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి హితబోధలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ఆయన అన్నీ డోర్డెలివరీచేశారంట.అవును నిజమే.. డ్రైవర్ సుబ్రహ్మణ్యం డెడ్ బాడీని కూడా డోర్ డెలివరీ చేశారు. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కేసులో చిన్నరాయి కారణంగా సీఐ తల పగిలిందంట. ఈయన మీద చిన్నగులకరాయి పడిందని విజయవాడ యువకుడిని నెల్లూరులో ఇదే జైలులో పెట్టిన విషయం మాత్రం గుర్తులేదా అని నిలదీశారు. భుజంపై బఠాని గింజంత గాయం లేక పోయినా కోడికత్తి కేసులో శ్రీనుపై కనికరం లేకుండా ఐదేళ్లు జైలులో పెట్టించారు. కులం చూడలేదంట, మతం చూడలేదంట. పార్టీ చూడలేదంట.ఇదికూడా నిజమే ఒక రామోజీరావు, ఒక అమర్ రాజా ఫ్యాక్టరీ, సంగం డెయిరీ, రఘురామకృష్ణంరాజు, అచ్చెన్నాయుడు చివరకు చంద్రబాబు నాయుడిని కూడా వదిలిపెట్టకుండా కక్షసాధింపుల్లో అందరినీ సమానంగా చూశాడు. ఈవీఎం పగలకొడితే తప్పేమిటని ఒక సీఎంగా పనిచేసిన వ్యక్తి అనడం చాలా దురదృష్టకర మన్నారు. ప్రజాస్వామ్యం.చట్టం, ఎన్నికల కమిషన్ పై జగన్మోహన్ రెడ్డికి కనీసగౌరవం లేదు.చంద్రబాబుపై శాపనార్థాలు పెట్టడం కాదు. మీరు చేసిన పాపాలకు వచ్చే ఎన్నికల వరకు వైసీపీ ఉంటుందో..లేదో చూసుకోండన్నారు. మీరు మంచి చేసి ఉంటే ప్రజలు మిమ్మల్ని11సీట్లకు ఎందుకు పరిమితం చేశారో ఆలోచించుకోండన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో అనేక దుర్మార్గాలకు పాల్పడ్డారన్నారు.

నెల్లూరు జిల్లా నూతన కలెక్టర్‌గా
బాధ్యతలు స్వీకరించిన ఓ.ఆనంద్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వఅభివృద్ధి, సంక్షేమ కార్యక్రమా లను ప్రజలకు చేరువ చేయుటలో తన వంతు కృషి చేస్తానని నూతన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు.గురువారం ఉదయం నెల్లూరు జిల్లా నూతన కలెక్టర్‌గా ఓ.ఆనంద్ పదవీ భాధ్యతలు స్వీకరించారు. వేద పండితులు మంత్రో త్సారణలు మధ్యవారి ఆశీర్వాదం అందుకున్నారు. తోలుత జాయింట్ కలెక్టర్ సేథు మాధవన్, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి,ఇంచార్జిడిఆర్ఓ పద్మావతి నూతన కలెక్టర్‌కు స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతోమాట్లాడుతూ సర్వీస్‌లో మొదటి పోస్టింగ్ సబ్ కలెక్టర్‌గా ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరులో పని చేశానని తెలిపారు. ప్రస్తుతం కలెకర్‌గా జిల్లాకు రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించుటలో కృషి చేస్తానన్నారు.అదేవిధంగా ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన రెవెన్యూ యంత్రాంగం : శ్రీపొట్టి శ్రీరాములు జిల్లా కలెక్టరుగాపదవీ బాధ్యతలుస్వీకరించిన ఒ.ఆనంద్‌ను గురువారం గ్రామ రెవెన్యూ అధికారులు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోజిల్లా అధ్య క్షులు పంటఅశోక్ కుమార్ రెడ్డి, కార్యదర్శి డివిరమణయ్య,గ్రామ రెవెన్యూ అధికా

రులు రవిశేఖర్, విష్ణు, గున్నయ్య,శ్రీహరీ, వేణు గోపాల్, రాజేశ్వరి, ప్రవంతి, జగదీష్, చిరంజీవి ఏడుకొండలు, సురేషు, ధనయ్య మీరయ్య,అజయ్,లక్ష్మి, నారాయణ, కృష్ణా రావు,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు జైలుకెళ్లి పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించిన వైఎస్ జగన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఈవీఎం ధ్వంసం సహా మరికొన్ని కేసుల్లో అరెస్టయి జైలులో ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం పరామర్శించారు. నెల్లూరు జైలుకు వెళ్లి ఆయనను కలిశారు. మే 13న జరిగిన ఎన్నికల్లో పాల్వాయి గేటు పోలింగ్ కేంద్రంలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంను ధ్వంసం చేశారు. అడ్డుకునే ప్రయత్నం చేసిన టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావుకు వేలు చూపిస్తూ నీ అంతు చూస్తా బయటకు రా అని బెదిరించారు. తర్వాత ఆయన అనుచరులు శేషగిరిరావుపై దాడికి పాల్పడ్డారు. అక్కడే ప్రశ్నించబోయిన మరో మహిళను ఏయ్ జాగ్రత్త అంటూ పిన్నెల్లి దుర్భాషలాడారు. పదుల సంఖ్యలో అనుచరులను వెంటబెట్టుకుని పోలింగ్ కేంద్రాల వద్ద హల్‌చల్ చేశారు. మరోవైపు డ్యూటీలో వున్న కారంపూడి సీఐపై దాడి చేశారు. వీటన్నింటికీ కూడా సీసీ కెమెరాలు, వీడియో ఫుటేజీలు సాక్ష్యాధారాలుగా వున్నాయి. దీంతో పిన్నెల్లిపై 10 సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ మేరకు ఆయనను అరెస్టు చేసి నెల్లూరు జైలుకు తరలించారు. దీంతో గురువారం వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ నెల్లూరుకు విచ్చేసి జైలులోని పిన్నెల్లిని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో జగన్ వెంట మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిఅంబటి రాంబాబు, అనిల్ కుమార్ యాదవ్,

కాకాని గోవర్ధన్ రెడ్డి,ఆదాలప్రభాకర్ రెడ్డిఎమ్మెల్సీలు పర్వత్ రెడ్డిచంద్రశేఖర్ రెడ్డి, బల్లికళ్యాణ్ చక్రవర్తి,మేరిగామురళిలతోపాటుపలువురువైయస్సార్సీపికి చెందిన నాయకులుకార్యకర్తలుపాల్గొన్నారు. **(వివరాలు మెయిన్‌లో)**

అల్లూరి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం : కలెక్టర్ ఆనంద్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : స్వాతంత్రోద్యమంలో అశువులు బాసిన అల్లూరి సీతారామరాజు జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు.అల్లూరి సీతారామరాజుజయంతి కార్యక్రమం గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. కలెక్టరేట్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ ఆనంద్ పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలం పాండ్రంగి గ్రామంలో జన్మించిన అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర ఉద్యమంలో తన ప్రాణాలను పణంగా పెట్టి చరిత్రలో నిలిచిపోయారన్నారు. ప్రజా ఉద్యమాలు నడిపిన గొప్ప నాయకుని జయంతిని ప్రభుత్వం అధికారికంగాజరపడంఅభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సేథు మాధవన్,కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి, ఇంచార్జి డిఆర్ఓ పద్మావతి, రెవిన్యూశాఖఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పల్లిపాడును ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతాం - ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దత్తత తీసుకున్న పల్లిపాడు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని కోవూరు ఎమ్మెల్యేవేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిఅన్నారు. ఇందుకూరుపేట మండలం పల్లిపాడులోని గాంధీ ఆశ్రమంలో నిర్వహించిన అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మన్యం వీరుడు అల్లూరు సీతారామరాజు త్యాగాలను మననం చేసుకుంటూ వారి చిత్రపటానికి ఘననివాళులు అర్పించారు. అనంతరం ఆశ్రమ ఆవరణలోని గాంధీజీ, స్వాతం త్ర పోరాట యోధురాలు పొణకా కనకమ్మ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పినాకిని ఆశ్రమ ఆడిటోరియంలో విద్యార్థినీ విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆమె ఆసక్తిగా తిలకించారు. అనంతరం ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ, అల్లూరిసీతారామరాజు సిద్ధాంతాలు వేరైనా ఇద్దరి లక్ష్యం స్వాతంత్ర సాధనే అన్నారు. గాంధీజీ అహింసావాది, సీతారామరాజు విప్లవ యోధులు. అలాంటిఇద్దరు వేర్వేరు మనస్తత్వాలుకలిగిన త్యాగధనుల త్యాగాలను స్మరించు కోవడం అదృష్టంగా భావిస్తానన్నారు. దేశ నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణత్యాగం చేసిన అల్లూరి జీవితం భావితరాలకు ఓపాఠంలాంటిదన్నారు. పల్లిపాడు గ్రామంతో తమకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. ఈ గ్రామాన్ని గాంధీజీ, జిడ్డు కృష్ణమూర్తి ఆశయాలకు ప్రభావితులైన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దత్తత తీసుకొని అభివృద్ధి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. విపిఆర్ దాదాపు రూ.2.72 కోట్లు వెచ్చించి హిందూ స్మశాన వాటిక అభివృద్ధి, సీసీ రోడ్డు, హిందూ స్మశాన వాటికలో భవనం లాంటి ఎన్నో సదుపాయాలు కల్పించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి ఎంపీ విపిఆర్ సహకారంతో పల్లిపాడు వద్ద పెన్నానదికి కరకట్టలు నిర్మాణానికి ప్రయత్నిస్తామన్నారు. ఈ గ్రామంలో చేయాల్సిన పనులు ఇంకా ఉన్నాయని, తప్పకుండా గ్రామాన్ని రాష్ట్రంలోనే ఒక ఆదర్శ గ్రామంగా

వామపక్ష విద్యార్థి సంఘాలచే బంద్ విజయవంతం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వామపక్షవిద్యార్థి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టినటువంటి జాతీయ బంద్‌ను విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నెల్లూరు నగరంలోని విఆర్సి సెంటర్ వద్ద రాస్తారోకో నిర్వహించారు.గతనెల నాలుగో తారీఖున విడుదలైన నీట్ ఫలితాల పైన సమగ్ర విచారణ జరిపించాలని ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘం నాయకులు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్, ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర అధ్యక్షులు వివిఎస్.చైతన్య ఎస్ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి హర్ష, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు సునీల్లు మాట్లాడుతూ వైద్య విద్యకు ప్రతిష్టాత్మకమైన నీట్ పరీక్షల ఫలితాల పై అనేక రకాల అనుమానాలు వ్యక్తమయ్యే విధంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఫలితాలు విడుదల చేసిందని అన్నారు, నీట్ పరీక్షలకు 24 లక్షల మంది దేశవ్యాప్తంగా అప్లై చేసుకుంటే అందులో 23.33 లక్షల మంది హాజరయ్యారని వాటిలో దేశవ్యాప్తంగాఆల్ ఇండియా ర్యాంక్ 67మంది విద్యార్థులకు వస్తే అందులో ఇక రెండోది, టాప్ స్కోర్ సాధించిన ఆరుగురువిద్యార్థులు హరియాణాలోని జఝూర్‌లోని ఒకే పరీక్ష కేంద్రంలో పరీక్షలు రాశారు. ఆ తర్వాతి 2 ర్యాంకులు కూడా అదే పరీక్ష కేంద్రంలో పరీక్ష రాసిన విద్యార్థులకే వచ్చాయి.ఇదిఎలా సాధ్యమనిఅని అన్నారు,దీనిపైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ

ని వివరణ కోరగా విద్యార్థులకు ఆలస్యంగా పరీక్ష మొదలైన కారణంగా 1563 విద్యార్థులకు మార్కులు కలిపామని ద్దూరంగాసమాధానంచెబుతున్నదనిఅన్నారు, అంతేకాకుండా జూన్ 14 విడుదల చేస్తామన్న ఫలితాలు నాలుగోతారీఖున విడుదల చేశారని,అదనపు మార్కుల కేటాయింపు కూడా పారదర్శకంగా జరగలేదని గతంలో ఫలితాలు రాకముందు ఆన్సర్ కీ విడుదల చేసే సమయంలోనే ఏ ప్రశ్నకు, ఏ కారణంతో అదనపు మార్కులు ఇవ్వనుందో ఎన్‌టీఏ కానీ, లేదా ఇతర ఏ పరీక్ష నిర్వహించే సంస్థ అయినా స్పష్టత ఇచ్చేది. “కానీ, ప్రశ్నించిన తర్వాతే, వారు వివరణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో నరేంద్ర,ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు శివమ్ వర్మ, పిడిఎస్ యు రూరల్ అధ్యక్షులు షారుఖ్ అక్షయ్, ఆకాష్, శరన్, సాయి, ప్రతాప్, అల్తాఫ్, అబ్దుల్, చరణ్, విష్ణు, ఆశీర్తదితరులు పాల్గొన్నారు.

పల్లిపాడును ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతాం - ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

తీర్చిదిద్దేందుకు కృషి చేసానన్నారు. ఎన్నికల సమయంలో పల్లిపాడు గ్రామం తమకు చాలా మద్దతుగా నిలిచిందన్నారు. మంచి మెజార్టీ ఇచ్చి తనను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎంపీగా గెలిపించిన పల్లిపాడు గ్రామంలో ఏ సమస్యలు ఉన్నా మా దృష్టికి తెస్తే తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీమండలాధ్యక్షులు వీరేంద్రనాయుడు, ఆశ్రమ నిర్వాహకులు నెల్లూరు రవీంద్ర రెడ్డి,ముఖ్య నాయకులు చెంచుకిషోర్, కోడూరు కమలాకర్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, చప్పిడి శ్రీనివాసులు, దేవిస్‌పేట మధు, రాపూరు గోపాల్,సుధాకర్‌రెడ్డి, బెజవాడ సుధాకర్‌రెడ్డి, బండ్లమల్లి ఖార్జున్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒకటో వార్డులో ఘనంగా ఇంటూరి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా కందుకూరు జనార్దన్ కాలనీ ఒకటో వార్డు గవర్నమెంట్ స్కూలు మరియు ఎర్రగొండపాలెం గవర్నమెంట్ స్కూల్ అంగన్వాడి స్కూల్లో స్వీట్లు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వార్డు అధ్యక్షుడు తూమాటి ప్రసాదు. గడ్డం మాలకొండయ్య. కంద్రమాల కొండయ్య తుమాటి బ్రహ్మనాయుడు. ముచ్చు వేణు. ముచ్చు రామ్ కోటయ్య.ధనికులప్రసాదు పందిళ్ళ శ్రీను గొబ్బురబోయినరామరాజు. పందిళ్ళ సురేష్ షేక్ మముషా. పులి నాగరాజు ముచ్చు మల్లికార్జున బాపట్ల మల్లికార్జున ముచ్చు నరసింహ ముచ్చు దత్తు ముచ్చు రాఘవ. ఇతర నాయకులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శకునాలపల్లిలో ప్రత్యేక డ్రైవ్

విశాలాంధ్ర - ఉదయగిరి : మండల పరిధిలోని శకునాలపల్లి పంచాయతీలోని మౌలిక వసతుల కల్పనకుప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు కార్యదర్శి కరిముల్లా తెలిపారు గురువారం పంచాయతీ సచివాలయ సిబ్బంది తో డయేరియా ప్రబలకుండా గ్రామాల్లో ప్రత్యేక డ్రైవ్ చేపట్టి పిట్ ట్యాప్ లు, పైప్ లైన్ లీకు లను మరమ్మతులు ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా కార్యదర్శి కరీముల్లా మాట్లాడుతూ రాత్రి వేళలో విష సర్పాలు కీటకాలు జీవులతో ప్రజలు ఇబ్బందీ పడకుండా గ్రామ పంచాయతీ సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర రెడ్డి సూచన మేరకు వీధి దీపాలు మరమ్మత్తు చేశామన్నారు గ్రామ పంచాయతీ పరిధి లోని అన్ని గ్రామాలో వీధి దీపాలు కూడా మరమ్మతులు పూర్తి చేసామన్నారు ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ షరీఫ్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుడ్లూరు : స్థానిక గుడ్లూరులోని టిడిపి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ఇంటూ నాగేశ్వరావు జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేసిన మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని నాగేశ్వరరావు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, రాజకీయంగా ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పువ్వాడి శ్రీనివాసులు, పార్టీ నాయకులు పువ్వాడి వేణుగోపాల్, పొట్టేళ్ల మురళి, జొన్నలగడ్డ రమణమ్మ, సింగమనేని పద్మ, అల్లం సుమతి, చిత్తారి మల్లికార్జున, నరాల మాలకొండారెడ్డి, ఏసుదాసు, ఉమ్మనేని సుబ్బారావు, తాటిపర్తి రామకృష్ణ, రాఘవులు, గద్దగుంట శ్రీను, బుల్లియ్య, ఇంకా పలువురు నాయకులు పాల్గొన్నారు.

మంచినీరు బావిని పరిశీలించిన ఎంపీడీవో

విశాలాంధ్ర- గుడ్లూరు : గుడ్లూరు లోని మిట్టపాలెం అంకమ్మ తల్లి దేవాలయం ఎదురుగా పురాతన కాలం నుండి ఉన్న పాడుబడిన దొరువు ను స్థానిక నాయకులు మరియు గ్రామస్తులు కలిసి పునరుద్ధరించుకోవాలనే సంకల్పంతో గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేయదగిన పనులను మరియు గ్రామ పంచాయతీ స్థాయిలో గాని,మండల పరిధిలో గాని ఆర్థికంగా చేయూతనందించిన ఎడల గ్రామస్తుల సహకారంతో నిధులు సేకరించి ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటుగా పురాతన కాలం నాటి దొరువును పునరుద్ధరించుకొని అందులో గల బావి నీటిని వాడుకలోనికి తీసుకుని వచ్చే విధంగా గ్రామస్తులు నిర్ణయించుకున్నట్లుగానూ, అదేవిధంగా దొరువులో తాగునీటి బావులు ఉన్నందువలన దొరువు చుట్టుప్రక్కల ఇళ్లలోని వారు ఇళ్ల నుండి వస్తున్న వ్యర్థాలను మరియు డ్రైనేజీ పైపులను దొరువు లోనికి వదిలిపెడుతున్నందున వాటన్నింటినీ తొలగించి చెరువుకు చుట్టూ కట్ట నిర్మాణం ఏర్పాటు చేయుటకు మరియు దొరువును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి స్థానిక నాయకులు, గ్రామస్తుల కోరిక మేరకు ఈరోజు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వై వెంకటేశ్వరరావు,ఉపాధి హామీ ఏపీవో షేక్ అబ్దుల్లా మరియు ఈసీ విజయ్ కుమార్, స్థానిక సర్పంచి శంకర్ పంచాయతీ కార్యదర్శులు మహేష్,అనూష సందర్శించడం జరిగినది. ఈ సందర్శనలో స్థానిక నాయకులు పువ్వాడి వేణుగోపాల్ మేకపోతుల రాఘవయ్య జంపాల ప్రసాద్ రాపూరు వేణు కందుల నాగరాజు కందుల పోలయ్య కందుల వెంకయ్య తో పాటుగా గ్రామస్తులు పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి అల్లూరి సీతారామరాజు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : స్వతంత్ర పోరాటానికి ఊపిరి పోసిన మహోన్నత వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని అల్లూరి సీతారామరాజు ఫౌండేషన్ అధ్యక్షురాలు రమాదేవి అన్నారు.సీతారామరాజు జయంతి సందర్భంగాగురువారంబృందావనంలో అల్లూరి సీతారామరాజు ఇంటర్నేషన ల్వాకర్స్ అసోసియేషన్ అల్లూరి సీతారామ రాజు ఫౌండేషన్ ప్రశాంత్ మెమోరియల్ సోషల్ సర్వీస్ సొసైటీ నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మన్యం ప్రజల్లో చైతన్యం కలిగించి స్వతంత్ర పోరాటం జరిపిన మొదటి యువ నాయకుడు సీతారామరాజు అనిఆమెప్రశంసిం చారు.అడవిలోని ప్రజలకు విద్యా వైద్యం అందించిన త్యాగమూర్తి సీతారామరాజు అని ఆమెకొనియాడారు.సీతారామరాజు ఆశయాలను విద్యాలయాల్లో ప్రవేశపెట్టాలని ఆమె కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. యువతలో స్ఫూర్తి నింపిన చైతన్య మూర్తి అల్లూరి ఆశయాలు నాటికి నేటికి ఆదర్శ ప్రాయమని ఆమె అన్నారు.. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు వక్తలు సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారుఈ సందర్భంగా అల్లూరి చిత్రపటాలను విద్యాలయాలకు అందజేసి డాక్టర్యశోదర ఇతర ప్రముఖులనుఘనంగాసత్కరించారు. ఈకార్యక్రమంలో. వాకర్స్అసోసియేషన్ డిస్టిక్ గవర్నర్ శ్రీనివాసులు రెడ్డి. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్రకార్యదర్శి జయప్రకాశ్రాఘవేంద్రశెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీఎస్ పాఠశాలలో అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండలంలోని సిద్దవరం గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి వేడుకలను మండల విద్యాశాఖ అధి కారి గుండవోలు శ్రీనివాసులు సూచనల మేరకు ఉపాధ్యాయులు, విద్యార్థులుకలసిఘనం గా నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లలతో కలిసి పాఠశాల ప్రధానో పాధ్యాయిని సయ్యద్ షకిల, ఉపా ధ్యాయులు గౌస్ మొహిద్దిన్ అల్లూరి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని సయ్యద్ సకిల, ఉపాధ్యాయులు మన్నూరు గౌస్ మొహిద్దీన్ మాట్లాడుతూ అల్లూరి త్యాగ ఫలితంగానే నేడు మనమంతా స్వేచ్ఛ,స్వతంత్రలతో బతుకుతున్నామని గొప్ప మన్యం వీరుడు అల్లూరి అని ఆయన దేశా నికి చేసిన సేవలను పిల్లల వివరిం చారు.అల్లూరి సీతారామరాజు 18 97 జూలై 4వ తేదీన జన్మించారని బ్రిటిష్ పాలకులు, ప్రధానంగా మన్యం గూడెం ప్రజలపై చేస్తున్న అఘా యిత్యాలను సహించలేక సాయుధ పోరాటంతో బ్రిటిష్ వారిని ఎదుర్కొ న్న గొప్ప వీరుడు అని అన్నారు. బ్రిటిష్యులతో పోరాటం చేస్తూ అల్లూ రి, బ్రిటిష్ వలస పాలకుల చేతిలో 1924 మే 7వ తేదీన చంపబడ్డారని వివరించారు. అప్పటికి ఆయన వ యస్సు కేవలం 26 సంవత్సరాలు మాత్రమేనని అన్నారు. అల్లూరి జయంతి వేడుకలను పురస్కరిం చుకుని రాపూరు మండల తెలుగు దేశం పార్టీ మైనార్టీ నాయకులు సయ్యద్ షఫీ సౌజన్యంతో పాఠశాల పిల్లలకు అరటిపళ్ళు, చాక్లెట్లు, మిఠాయిలు పంపిణీ చేశారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

విశాలాంధ్ర-ఉదయగిరి : దేశవ్యాప్తంగా విద్యార్థుల సంఘాల పిలుపుమేరకు పట్టణంలో విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు గురువారం పట్టణంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు హైస్కూల్ లు స్వచ్ఛందంగా బందుకు సహరించారన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అసమర్ధ ఎన్ టిఏ ను రద్దు చెసి కేంద్ర విద్యాశాఖా మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు ఇటీవల నెట్, నీట్ పరీక్షలు రాసి, నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలన్నారు. పి. హెచ్.డి అడ్మిషన్ లు కోసం ఇటీవల ఆమోదాని తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలి. టీ.ఐ.ఎస్.ఎస్ ముంబయి, ఐఐటి ముంబయి నుంచి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటి వరకు విద్యార్థి సంఘ నేతల పై అక్రమ కేసులు, నిర్బంధాలు, యూనివర్సిటీల్లో స్వేచ్ఛా వ్యక్తీకరణ ప్రజాస్వామ్య అణచివేత చర్యలను ఆపాలన్నారు. పాఠశాలల మూసివేతను ఆపి కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షల నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలని విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

బ్రిడ్జి నిర్మాణంలో ఎక్కువ కణాలు నిర్మించాలి

విశాలాంధ్ర- సీతారామపురం : బ్రిడ్జి నిర్మాణంలో ఎక్కువ కాణాలు నిర్మించాలని సీతారాంపురం రైతులు నేషనల్ హైవే అధికారులకు సర్పంచ్ భాగ్య కుమారి ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందజేశారు. బెంగళూరు నుండి విజయవాడ వరకు నేషనల్ హైవే రోడ్డు నిర్మిస్తున్నారు ఈ నిర్మాణంలో సీతారాంపురం చెరువు అలుగు వాగు వద్ద బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణంలో ఒక్క కానా మాత్రమే నిర్మిస్తున్నారు దీని వలన మా భూములకు ముప్పు పొంచి ఉన్నదని రైతుల ఆందోళన చెందుతున్నారు. ఈ ఆలుగు వాగు కింద సుమారు 100 ఎకరాల ఆయకట్టు ఉన్నది వర్షాలు పడి చెరువులు నిండితే వచ్చే నీరంతా ఈ బ్రిడ్జి వద్ద నుంచే పోవాలని వాగులు ఉధృతంగా వస్తాయని ఒక్క కానా నిర్మాణంతో నీటి ప్రవాహానికి బ్రిడ్జి కొట్టుకుని పోయే ప్రమాదం ఉన్నదని తెలిపారు. బ్రిడ్జి నిర్మాణాలలో కాణాలు ఎక్కువగా నిర్మిస్తే భూములకు ప్రమాదం ఉండదని అన్నారు ఈ కార్యక్రమంలో సీతారాంపురం సర్పంచ్ భాగ్య కుమారి భోగినేని సులోచనమ్మ వార్డు మెంబర్ మనోజ్ పలువురు రైతులు పాల్గొన్నారు.

కారు ప్రమాదంలో గాయపడ్డ ఎంఈఓ షావుద్దీన్

విశాలాంధ్ర-వరికుంటపాడు : మండల విద్యాశాఖ అధికారి షావుద్దీన్ ప్రయాణిస్తున్న కారు ప్రమాదాన్ని గురై ఆయన తీవ్ర గాయాలకు గురయ్యారు. వరికుంటపాడు నుంచి కనిగిరి కి వెళ్ళు క్రమంలో ఆయన కారు ప్రమాదానికి గురైనట్లు స్థానికులు తెలిపారు.

వెలుగొండ అడవుల్లో పెద్ద పులి సంచారం

విశాలాంధ్ర -మర్రిపాడు : మర్రిపాడు మండలం కదిరినాయుడు పల్లి కి కూతవేటు దూరం లో నెల్లూరు ముంబై హైవే పై కొద్ది రోజుల క్రితం కారుపై పులి దాడి చేసిందటూ భాదితులు చెప్పిన ఘటన కు సంబందించి పులి ఆచూకి కోసం అటవీశాఖ అధికారులు అడవిలో ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశారు. వీటి ద్వారా పెద్దపులి, చిరుత పులి సంచరిస్తునట్టు అటవీశాఖ అధికారులు గుర్తించినట్టు డిఎఫ్ఓ చంద్రశేఖర్ గురువారం తెలిపారు. ఈ పులులు నల్లమల అడవులనుండి వెలుగొండ అటవీ ప్రాంతానికి వచ్చినట్లు గుర్తించారు. దీంతో అడవిలోకి వెళ్ళొద్దంటూ చుట్టుపక్కల గ్రామాల వారిని అటవీశాఖ అధికారులు హెచ్చరికలు చేస్తున్నారు.

విద్యార్ధులకు నోటు పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర -మర్రిపాడు : మండల పరిధిలోని సింగనపల్లి,సింగనపల్లి ఎస్సీ కాలనీ, సింగనపల్లి ఉర్దూ,టీ.ఎన్ పేట, ఏపిలగుంట మెయిన్ ప్రాథమిక పాఠశాలలలోని దాదాపు 100 మందికి పైగా విద్యార్థులకు తెల్లపాడు గ్రామా నికి చెందిన ప్రవాస భారతీయుడు గంగవరపు నారపరెడ్డి,వారి తండ్రి, గంగ వరపు వెంగల్ రెడ్డి జ్ఞాపకార్థం ఏపీలగుంట ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయుడు,స్నేహితుడు సుబ్బారావు అభ్యర్థన మేరకు నోటు పుస్తకాలను పంపిణీ గురువారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మర్రిపాడు మండల విద్యాశాఖ అధికారి-2 ధనలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించడానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్ రాజేంద్రకుమార్,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రామసుబ్బయ్య, వెంకటసుబ్బయ్య, తిరుపతమ్మ సాబిహ,ఉపాధ్యాయులు రవీంద్రా రెడ్డి,వీరభద్ర కుమారి,సీఎంఆర్టీ తిరుపతయ్య పాల్గొన్నారు.

బస్సు క్లీనర్ కుటుంబానికి అండగాఉంటాం -రామిరెడ్డి

విశాలాంధ్ర-బిట్రగుంట: జాతీయ రహదారిపై ముసునూరుటోల్ ప్లాజా సమీపంలో ఇటీవల ఆర్ ఎస్ ఆర్ ఇంటర్నేషనల్ స్కూలు బస్సుకు జరిగినప్రమాదంలో మరణించిన దేవరాలచిన్న కొండయ్య కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని, కావలిమాజీ శాసనసభ్యుడు రామిరెడ్డిప్రతాప్ కుమార్ రెడ్డి గురువారం మృతుని కుటుంబసభ్యులకు హామీ ఇచ్చాడు. బోగోలుయాదవపాలెం లోని కొండయ్య ఇంటికివచ్చిన ఆయన, అనుకోకుండా జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం దురదృష్టమని,కొండయ్యకుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతిని తెలిపారు. పై కార్యక్రమంలో ఆయనవెంట వైకాపాసీనియర్ నాయకులు మద్దిబోయినవీర రఘు, తుమ్మలరమణయ్య, మనన్ భాష తదితరులుఉన్నారు

ఘనంగా ఎమ్మెల్యే ఇంటూరి జన్మదినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఉదయం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు అనంతరం స్థానిక ఏరియా హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది పట్నంలోని శ్రీ స్కందపురి సోమేశ్వరాలయం ఆలయం వద్ద ఉన్న యాచకులకు భోజనాల ప్యాకెట్లను అందజేశారు తదుపరి స్వర్ణ స్వయంకృషి దివ్యాంగుల పాఠశాలలో విద్యార్థులకు భోజనాన్ని అందజేశారు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు జన్మదిన ఆదర్శవంతంగా పేదల దివ్యాంగుల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు ఇంటూరి నాగేశ్వరరావు సూచన మేరకు పట్టణంలో పలు కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కందుకూరు మండల తెదేపా అధ్యక్షులు నార్ని రోశయ్య పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను పొడపాటి సుధాకర్ చిలకపాటి మధు మేడ మల్లికార్జున వడ్డెళ్ళ రవిచంద్ర షేక్ రఫీచుండూరు శీను యర్రా ముసలయ్య పొడపాటి మహేష్ రావుల రామకోటయ్య ముచ్చు

వేణు ముప్పవరపు వేణు చవిడి బోయిన వెంకటకృష్ణ మణికే మల్యాద్రి కూనం నరేంద్రతెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు పాల్గొన్నారు

తిరుమలకు పాదయాత్రగా చెర్లోపల్లి టిడిపి యువత

విశాలాంధ్ర -మనుబోలు : మండలంలోని చెర్లోపల్లి నుండి తిరుమలకు పాదయాత్రగా టిడిపి యువత శుక్రవారం బయలుదేరి వెళ్ళింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల సమయంలో మొక్కుబడి చేసుకొని శుక్రవారం సుమారు 20 మంది పాదయాత్రగా తిరుమలకు బయలుదేరి వెళుతున్నారన్నారు. రాష్ట్రంలో ఐదేళ్లపాటు రాక్షస పాలన కు ప్రజలు చరమగీతం పాడి సుపరిపాలన అందించే చంద్రబాబుకు అధికారం కట్టబెట్టారన్నారు. తిరుమలకు పాదయాత్రగా బయలుదేరుతున్న యువతకు ఆ దేవుడు దర్శనం ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాఅన్నారు. ఉద్యోగస్తులు వ్యాపారస్తులు చిన్న సన్నకారు రైతులు గత ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. తిరుమలేశుని దయవల్ల రాబోయే ఐదు సంవత్సరాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని భరోసా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి, రామకృష్ణయ్య, సూరిశెట్టి నాగేశ్వరరావు, కలికి వేణు రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షుడు పొన్నూరు అశోక్, కలిగి రమేష్ రెడ్డి,సుధీర్ రెడ్డి, సురేష్, పాదయాత్రగా బయలుదేరి వెళ్లిన యువకుల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర -రాపూరు : మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం అల్లూరు సీతారామరాజు 127 వ జయంతి వేడుకలను మండల పరిపాలనాధికారి సి హెచ్ శివ భాస్కర్ రావు అద్వార్యాన ఘనంగా నిర్వహించారు.ముందుగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి మండల తెలుగు దేశం పార్టీ నాయకులు నల్లవడ్ల వేంకట రమణా రెడ్డి పూలమాల వేసి నివా ళులర్పిం చారు. ఈ సందర్భంగా నల్లవడ్ల మాట్లాడుతూ అల్లూరి త్యాగం ఫలితమే నేడు మనమంతా స్వేచ్ఛ,స్వతంత్రలతో బతుకుతున్నా మని తెలియజెసారు.పలువురు అల్లూరి సీతా రామరాజు దేశానికి చెసిన సెవల గురించి తెలియజెసా రు. ఈ కార్యాక్రమంలో మండల నా యకులు మూరం రెడ్డి మధు సూద న్ రెడ్డి,స్వీట్ చాంద్ బాషా,మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ చంద్రా, ఇరిగెషన్ జెఈ సర్ధార్, రాపూరు మేజర్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు,సిద్ద వరం పంచాయతీ కార్యదర్శి సిద్దయ్య,కూకాటి పెంచలయ్య, పరంధామయ్య, మండల ప్రజాపరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

బుగ్గేశ్వర ఆలయంలో వైభవంగా మాస శివరాత్రి పూజలు

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండలంలోని అఖిల వలస గ్రామం వద్ద ఉన్న బుగ్గేశ్వరాలయంలో బుగ్గేశ్వరునికి (శివునికి)మాస్ శివరాత్రి పూజలు గురువార. గ్రామానికి చెందిన మందాటి చంద్రమోహన్ ఆధ్వర్యంలో మాస శివరాత్రి పూజలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం బుగ్గేశ్వర స్వామికి (శివునికి) అభిషేకాలునిర్వహించారు. మాస శివరాత్రి సందర్భంగా ఆలయం వద్ద ప్రత్యేక హోమాలు నిర్వహించిపూర్ణా హుతి సమర్పించారు. పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాపూరు సొసైటీ మాజీ చైర్మన్ చెన్ను భాస్కర్ రెడ్డి. ఆకిలివలస సర్పంచ్ చెన్ను పెంచల్ రెడ్డి. టీడీపీ మండల నాయకులు నల్ల వడ్ల వెంకటరమణారెడ్డి, మూరంరెడ్డి మధుసూదన్ రెడ్డి, (స్వీట్)పటాన్ చాంద్ భాష, అందెన శంకర్ నారాయణరెడ్డి, దందోలు హరికృష్ణ రెడ్డి మధిర ఎల్లయ్య పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

విశాలాంధ్ర- ఉదయగిరి: పట్టణంలోని మేకపాటి గౌతమ్ రెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు127 వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం మన్య వీరుడు అల్లూరి సీతారామరాజు 27 వ సంవత్సరంలోనే దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహావీరుడన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కూకటి వేళ్ళతో నిరక్షరాస్యులు నిరుపేదలు, అమాయకుల కోసం పరిమిత ఆయుధాలతో,చాలా తక్కువవనరులతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఢీకొన్న మహా యోధుడిగా వర్ణించారు. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని దడ దడ లాడించి, భారతదేశం వదిలి పారిపోయేందుకు ఎనలేని పోరాటం చేసిన వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు కళాశాలలో విద్యార్థుల సమక్షంలో జరుపు కోవడం చాలా గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు డాక్టర్ టి గోపి కృష్ణ, డాక్టర్ పాల్, డాక్టర్ సునీత, డాక్టర్ కిషన్, డాక్టర్ నారాయణస్వామి, డాక్టర్ బాలచందర్ లతోపాటు బోధ నేతర సిబ్బంది, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనెల8న ప్రత్యేక విద్యుత్ అదాలత్-ఈఈ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఆదేశానుసారం నెల్లూరు టౌన్ డివిజన్‌లో ఈనెల 8వ తేదీ సోమవారం ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 వరకు స్కాడా బిల్డింగ్, విద్యుత్ భవన్‌లో ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. సోమశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక అధ్యక్షులువి శ్రీనివాస ఆంజనేయ మూర్తి,రిటైర్డ్ జడ్జి,ఆర్థిక సభ్యులు కె. రామ్ మోహన్ రావు,సాంకేతిక సభ్యులుయస్.యల్.అంజనీ కుమార్,స్వతంత్ర సభ్యులుజి. ఈశ్వరమ్మ పాల్గొంటారని తెలిపారు. అదే విధంగా ఈ అదాలత్‌లో దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థకు చెందిన అధికారులు హాజరవుతారని తెలిపారు. నెల్లూరు టౌన్కు సంబంధించిన విద్యుత్ వినియోగదారులు వారి సమస్యను రాతపూర్వకంగా ఫిర్యాదు ద్వారా తెలియపరచి వారి సమస్యను పరిష్కరించుకోవాల్సిందిగా కోరారు. కావున వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

7న ఎంఆర్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - రాపూరు : జూలై7వతేదిన మాదిగల ఆత్మగౌరకవాత్నువిజయవంతం చేయిలని ఎంఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు, రాపూరు మండల ఇంచార్జీ చింతగుంట అంకయ్య తెలియజెసారు. ఈ సందర్భంగా చింత గుంట మాట్లాడుతూ జూలై 7వ తేదీ ఎమ్మా ర్పీఎస్ 30 సంవత్స రాల ఆవిర్భావ దినోత్సవాన్ని రాపూరు మండల నూతన కమిటీ ఆధ్వర్యంలో అరుంధతి వాడలో జండా ఆవిష్కరణ జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ మండల అధ్య క్షులు ప్రేమ్ కుమార్ మాదిగ ఉపాధ్యక్షులు పచ్చిగళ్ళ పెంచలయ్య మాదిగ, గ్రామ అధ్యక్షులు మంగళపురి వెంకటేష్ మాదిగ ఉపాధ్యక్షులు ఆదూరి దేవరాజ్ మాదిగ ఎంఎస్‌పి అధ్యక్షులు చింతగుంట శ్రీనివాసులు మాదిగ ఉపాధ్యక్షులు తాడిరాజా మాదిగ యూత్ అధ్యక్షులు పచ్చిగళ్ళ బాబు మాదిగ ఉపాధ్య క్షులు ఏసు పోగు పెంచలయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి పామర్తి ఆశీర్వాదం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి రహిత నాయకుడిగా జీవిస్తా

కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఉద్ఘాటన

విశాలాంధ్ర - కావలి : అవినీతి రహిత నాయకుడిగా బతుకుతానని, నీతివంతమైన పాలన అందిస్తానని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి రంగా విగ్రహం సాక్షిగా తెలిపారు.వంగవీటి మోహన రంగా 77వ జయంతి సందర్భంగా రంగా అభిమాని దేవం కొండ శ్రీను కావలి పట్టణంలోని రైతు బజార్ ఎదుట ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని నివాళు లర్పించారుముందుగా రంగా విగ్రహ కమిటీ ఏర్పాటు చేస్తున్న రంగా విగ్రహ ఏర్పాటు పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయనమాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పరితపించిన వ్యక్తి వంగవీటి మోహనరంగా అని తెలిపారు. నాయకునికి కీర్తి డబ్బు, పదవులతో రాదని,పేదలనుఅక్కునచేర్చుకుంటే వస్తుందని తెలియజేసిన వ్యక్తి మోహన రంగాఅనిఅన్నారు.పేదల కోసంనిరంతరం పరితపించిన రంగా పేదల హృదయాల్లోచిరస్థాయిగా నిలిచిపోయాడని అన్నారు.. ఆయన ఆశయ సాధనలో కాపు నాయకులు, టీడీపీ నాయకులు పనిచేయాలన్నారు.అతి తక్కువ సమయంలోనే విగ్రహ కమిటీ సభ్యులు విగ్రహ ఏర్పాటు పనులను పూర్తి చేయడం జరిగిందని,రాష్ట్ర నాయకులను ఆహ్వానించి త్వరలోనే ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు కాపులకు భవనం,నిర్మాణానికి 25 లక్షలు ఆర్థికసహాయంఅందజేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, జ్యోతి బాబు రావు, పోతుగంటి అలేఖ్య, కాపు నాయకులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి విరాళాలు ఇవ్వండి

విశాలాంధ్ర-ఉదయగిరి : మండలంలో సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి విరివిగా విరాళాలు ఇవ్వాలని స్థానిక మండల విద్యాధికారి తోట శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. గురువారం పట్టణంలోని దళితవాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి సంబంధించిన హుండీలను పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు మాజీ సైనికులు, సైనికులు వారి కుటుంబాల సహాయార్థం విద్యార్థులు ఉపాధ్యాయులు హుండీలో విరాళాలు వేయమన్నారు. విద్యార్థుల నమోదు, హాజరు శాతాన్ని పెంచాలని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు తెలియజేశారు. దివ్యాం గులైన విద్యార్థినీ విద్యార్థులు ఎవరికైనా సదరం సర్టిఫికేట్ లేక పోతే ఆన్‌లైన్‌లో బుక్ చేసి వారికి సర్టిఫికెట్లు వచ్చే విధంగా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ షబ్బీర్ పాల్గొన్నారు.

బిట్రగుంట రైల్వేని కాపాడండి -రైల్వే అభివృద్ధి కమిటీ

విశాలాంధ్ర-బిట్రగుంట : దక్షిణ మధ్యరైల్వేలో అత్యంత ప్రాశస్త్యం కలిగి, లిటిల్ ఇంగ్లాండ్‌గా పేరు గాంచిన బిట్రగుంటరైల్వేని కాపా డి రైల్వే ఆస్తులకు భద్రతకల్పించాలని బిట్రగుంట రైల్వేఅభివృద్ధి కమిటీ సభ్యులు ఢిల్లీలోని ఎన్ఎఫ్ఐ ఆర్ జనరల్ సెక్రటరీ మర్రి రాఘవయ్యకు గురువారం వినతిపత్రంసమర్పించారు.ఈ సందర్భంగా బిట్రగుంటలో ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్ రైలు నిలుపుదల, రిజర్వేషన్ కౌంటర్ కొనసాగింపు, 144 లెవెల్ క్రాసింగ్ గేటు వద్ద నిత్యం ఎదుర్కొనే సమస్యలు, ఫ్లై ఓవర్ నిర్మాణం, సువిశాల రైల్వే భూములవినియోగం వంటి సమస్యలపై చర్చించారు. పై కార్యక్రమంలో అభివృద్ధికమిటీ సభ్యులు చల్లానరహరి ,నూకసాని శ్రీనివాసులు, జే. నాగరాజు తదితరులు ఉన్నారు.

టౌన్ ప్లానింగ్ అధికారి మీద విచారణ చేపట్టాలి :సిపిఐ డిమాండ్

విశాలాంధ బ్యూరో నెల్లూరు :నగరంలోని ఇరిగేషన్, డ్రైనేజీ కాలవలను ఆక్రమించి, అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని మూడు అంతస్తుల గృహాలు నిర్మిస్తున్న వ్యక్తుల మీద చర్యలు తీసుకోవాలని సిపిఐ నగర నాయకులు వాటంబేటీ నాగేంద్ర డిమాండ్ చేశారు. ఈ మేరకు టౌన్ ప్లానింగ్ అధికారికి వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లగా, వినతి పత్రం తీసుకోకపోగా, కనీసం సమస్యను వినడానికి కూడా ఆమె ససిమేరా అన్నారని ఆయన ఆరోపించారు. ఆమె అర్జీ స్వీకరించనందున బయట ఉన్నటువంటి కుర్చీకి వినతి పత్రం అందించినట్లు తెలిపారు. సమస్య వినే ఓపిక కూడా లేక, సంబంధించిన పిర్యాదు తీసుకునే ఇంట్రెస్ట్ కూడా లేక, ఒక అధికారి వ్యవహరించిన తీరు గర్హనీయమన్నారు. అది కూడా ప్రభుత్వ స్థలాలను కాపాడమని విన్నపించు కుంటుంటే కనీసం వినను కూడా వినలేదంటే కచ్చితంగా అధికారి అక్రమ కట్టడాలు కడుతున్నటువంటి వారికి మధ్య రిలేషన్ వుందనే అనుమానం కల్గుతోందన్నారు. విలువైన ప్రాంతాలలో నెల్లూరు నగరంలోని పొగతోటలో ఇరిగేషన్ కాలువను తమ వ్యక్తిగత నివాస స్థలంగా రిజిస్ట్రేషన్ చేయించి కాలువ మీద పిల్లర్లు వేసి మూడంతస్తులభవనంనిర్మిస్తుంటే టౌన్ ప్లానింగ్ అధికారులకు స్థానికులు ఎన్ని ఫిర్యాదులు చేసినా, కనీసం దానిమీద చర్యలు లేవని వాపోయారు. వారికి నోటీసులు ఇచ్చామని అధికారులు చెబుతున్నా వారు మాత్రం యదేచ్ఛగా బిల్డింగ్ నిర్మాణం పూర్తి చేసుకుంటామన్నారు. కానీ దీని మీద ఎటువంటి చర్యలు లేవు. ప్రధానంగాటౌన్ ప్లానింగ్ అధికారైనటువంటి దేవి కుమారి పనితీరు మీద ఉన్నతాధికారులు దృష్టి సారించాలి, గతంలో కూడా కమిషనర్ సంతకాన్ని ఫోర్జరీ చేసి,ఓసి లేకుండానే సొమ్మును డ్రా చేసినటువంటి విషయంలో టౌన్ ప్లానింగ్ అధికారి పాత్ర కూడా ఉందని ఆయన ఆరోపించారు. ఇప్పటికే దానిమీద విజిలెన్స్ ఎంక్వైరీ జరుగుతా ఉంది, అయితే నగరంలో ప్రధాన మైనటువంటి ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు కాలువ భూములు అవన్నీ కూడా ఎక్కువభాగం ఆక్రమాలకు గురవుతున్న స్పందించినటు వంటి టౌన్ ప్లానింగ్ అధికారి మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కాలువను రిజిస్ట్రేషన్ చేసినటువంటి రిజిస్ట్రేషన్ అధికారి మీద శాఖా పరమైన చర్యలు తీసుకొని విజిలెన్స్ ఎంక్వయిరీ జరిపించాలి అని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పి. లీలామోహన్, నరసింహారావులు పాల్గొన్నారు.

ఆలిండియా స్థాయిలో క్రీడల్లో హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్

రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు నుండి ప్రశంసలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :ఆలిండియా స్థాయిలో జరిగిన పోటీలలో కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహి స్తున్న రాజశేఖర్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించారు. జూన్ 24 నుండి అస్సాంలో జరిగిన 9వ ఆల్ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్ చాంపియన్షిప్‌లో పాల్గొన్న రాజశేఖర్ పెంచాక్ శిలాట్ గేమ్ లో రాణించారు. ఫైనల్ వరకు చేరుకొని ఫైనల్‌లో రాజస్థాన్ క్రీడాకారుడు చేతిలో ఓటమి చెందినప్పటికీ సిల్వర్ మెడల్‌తో ద్వితీయ స్థానాన్ని సాధిం చారు. ఒక అడుగు దూరంలో గోల్డ్ మెడలను కైవసం చేసుకున్న రాజశేఖర్ అద్భుతమైన ఆట తీరు కనబరిచి అందరి చేత మన్ననలు అందుకున్నారు. ఆల్ ఇండియా స్థాయిలో జరిగిన ఈ పోటీలలో రాజశేఖర్ పాల్గొనేందుకు గత కొన్ని సంవత్సరాలు నుండి శిక్షణ తీసుకుంటూ ఉన్నారు.పలు సందర్భాలలో పోటీల్లో పాల్గొని రాణించిన రాజశేఖర్ పై అధికారుల దృష్టిలో పడ్డారు దీంతో ఎలాగైనా ఆల్ ఇండియా స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరచాలని పట్టుదలతో పోటీలలో పాల్గొని విజయం సాధించారు. ఇతనితో పాటు రాష్ట్రం తరపున పాల్గొన్న వారిలో మరో 9 మందికి మెడల్స్ వచ్చాయి. రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

జిజెరావుకు లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:: అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి జె రావు కార్గో,లాజిస్టిక్స్ సెక్టార్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు 15వ సౌత్ ఈస్ట్ కార్గో లాజిస్టిక్స్ లైఫ్‌టైమ్ అచీవ్ మెంట్ 2024 అవార్డును గురువారం చెన్నైలో అందుకున్నారు. ఎగ్జిమ్ ఇండియా షిప్పింగ్ టైమ్స్ చెన్నైలో కార్గో, లాజిస్టిక్స్‌పై సౌత్ ఈస్ట్ సీఈవో కాంక్లేవ్ అండ్ అవార్డ్స్ 15 నిఎడిషన్ నిర్వహించింది.పరిశ్రమ నిపుణులు, నిపుణులు,ఆలోచనా నాయకులు, విధాననిర్ణేతలు నియంత్రకాలు, అలాగే షిప్పర్లు, సరకుదారులు ఈ ప్రాంతా నికి, వెలుపల ప్రభావితం చేసే సమయోచిత సమస్య లపై చర్చించడానికి, ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి, విలువైన కనెక్షన్‌లు, నెట్‌వర్క్‌ను రూపొందించడానికి సమా వేశానికి హాజరయ్యారు. సీ పోర్ట్స్ ఆపరేషన్ అండ్ ఓవరాల్ మేనేజ్‌మెంట్‌లో 40 ఏళ్లకు పైగా కెరీర్‌ను కలిగి ఉన్న పోర్ట్‌లో అనుభవజ్ఞుడు, జిజెరావు పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మెరుగుపరచడంలో, సామర్థ్యాలను పెంచడంలో భారతదేశంలో కొత్త ఓడరేవు స్థానా లను పొందడంలోజిజెరావు కీలకపాత్రపోషించారు. ప్రస్తుతం,జి జెరావు అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ నెల్లూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ కట్టుపల్లి %ు% ఎన్నూర్ పోర్ట్స్, చెన్నై, తమిళనాడు మేనేజింగ్ డైరెక్టర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, పోర్ట్ ఆపరేషన్, నిర్వహణ, వ్యాపార లాభదాయకత మొదలైన వాటి మొత్తం బాధ్యతను కలిగి ఉన్నారు. అదానీ పోర్ట్‌లలో చేరడానికి ముందు,జిజెరావు ప్రభుత్వ రంగ పోర్టులలో పారాదీప్ పోర్ట్ ట్రస్ట్, టుటికోరిన్ పోర్ట్ ట్రస్ట్ ఛైర్మన్ వంటి వివిధ ఉన్నత స్థానాల్లో పనిచేశారు.చెన్నై పోర్ట్ ట్రస్ట్‌కు డిప్యూటీ ఛైర్మన్‌గా,న్యూ మంగళూరు పోర్ట్ ట్రస్ట్‌కు డిప్యూటీ ఛైర్మన్‌గా కూడా పనిచేశారు. జిజె రావుకు అవార్డ్ లభించడం పట్ల పోర్ట్‌ఉద్యోగులు, అధికారులు, అభినందించడంతోపాటు ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు.

డైరెక్టర్ జనరల్ ఎన్‌సిసి ఇంటిగ్రేషన్ క్యాంప్ - ప్రకాశం అభ్యర్థుల విజేతలు

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : గుంటూరులోని కే.ఎల్.యూనివర్సిటీలో డైరెక్టర్ జనరల్ (డి.జి) ఎన్.సి.సి ఆధ్వర్యంలో జూన్ నెల 15వ తేదీ నుండ జరిగిన "ఎక్ భారత్- శ్రేష్టభారత్" ఇంటిగ్రేషన్ క్యాంపుకు దేశంలోని ఏడు డైరెక్టరేట్స్ నుండి 595 మంది ఎన్.సి.సి క్యాడెడ్స్ పాల్గొన్నారు. కాగా గుంటూరు గ్రూప్ లో ఉన్న 34 బెటాలియన్ ఎన్.సి.సి అండర్‌లో ఉన్న ప్రకాశం ఇంజనీరింగ్ విద్యార్థులు కె.ఆంజనేయులు, ఎ.రమేష్ పాల్గొని గుంటూరు గ్రూప్‌కి ట్రోఫీ ని కైవసం చేయడంలో తమ ప్రతిభ ను చూపారు. అంతేగాకా డైరెక్ట్ జనరల్ ఎన్.సి.సి వారు ఈనెల 1వ తేదీ అనంతపురం లో నిర్వహించినా అతి కఠినమైన దల్ సైనిక ఇంటర్ గ్రూప్ కాంపిటీషన్ క్యాంప్‌కు ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ఎన్.సి.సి క్యాటెడ్ కే.నరేంద్ర గుడారాల ఏర్పాటు, అత్యవసర పరిస్థితుల్లో ప్రాంతాల గుర్తింపు విభాగంలో ఎంపిక కావడం గర్వకారణం. ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య క్యాడెట్ల విజేతలను అభినందించారు.ప్రకాశం ఎన్.సి.సి నిర్వాహకులు, అకడమిక్ ఇన్చార్జి ఎస్.యన్. మీరావలి, ఎన్.సి.సి ఆఫీసర్లు షేక్. ఇమామ్ షా,సంతోష్ గార్లు మాట్లాడుతూ తమ విద్యార్థులు వివిధ క్యాంప్ ల కు ఎంపిక కావడం గర్వకారణమని అదే విధం గా కళాశాల యాజమాన్యం తమకు అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపిక అయ్యిన ఎన్.సి.సి విద్యార్థులను అభినందించారు.